

2లో

## హాస్పిటల్ లో ఉన్న వైసిపి నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 16 బుధవారం సంపుటి : 29 సంచిక : 162

### మాజీ మంత్రి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు కు

## నివాళి అర్పించిన ఎమ్మెల్యే జనార్ధన్



అగ్ని న్యూస్,ఒంగోలు (జులై 15): జిల్లా పెద్దాయన, మాజీ మంత్రి, విద్యాదాత స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు 96వ జయంతి సందర్బంగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు మంగళవారం ఒంగోలు నగరంలోని బాపూజీ కాంప్లెక్స్ వద్ద నున్న ఆంజనేయులు విగ్రహానికి, పార్టీ కార్యాలయంలోని వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్బంగా జనార్ధన్ మాట్లాడుతూ ప్రజానేతగా సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉండి,తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నాయకులు మా పెద్దాయన, నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించేవారనీ, పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసారని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పెద్దాయనకు నివాళులు అర్పించడం జరిగింది.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణను

### మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



### – ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్

అగ్ని న్యూస్,మార్కాపురం (జులై 15): ఉచిత కుట్టు మిషన్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలనీ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్ కోరారు. మంగళవారం రాష్ట్ర నైపుణ్యా అబివృద్ధి సంస్థ నాక్ ఎస్సీ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తర్లుపాడు రోడ్ నందు గల సెరికల్చర్ ఆఫీస్ నందు ఎస్సీ కమ్యూనిటీ మహిళలకు కుట్టు మిషన్ నందు ఉచిత శిక్షణ కార్యక్రమానికి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్ హాజరై మాట్లాడుతూ మా కార్పొరేషన్ ద్వారా ఎస్సీ మహిళలకు ఎస్సీ కమ్యూనిటీకి చేస్తున్న పలు కార్యక్రమాలను తెలియజేస్తూ కుట్టు మిషన్ శిక్షణ గురించి టైలరింగ్ యొక్క ప్రాముఖ్యత గురించి మహిళలకు వివరంగా తెలియజేశారు.కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమం మూడు నెలల వరకు నిర్వహించు తర్వాత వారికి ధ్రువీకరణ పత్రము కుట్టుమిషను ముద్ర లోన్ ద్వారా లోను సౌకర్యం కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ భాష, అబ్దుల్ గపూర్, ట్రైనర్ మోహిబ్బి, డెవలప్మెంట్ కోఆర్డినేటర్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కుట్రలను తిప్పి కొట్టండి

### – సుపరిపాలనలో తొలి ఏడాది కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం (జులై 15): వైసీపీ కుట్రలను తెలుగుదేశం నాయకులు తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. సు పరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో కొనకనమిట్ల మండలంలోని ఎదుర్రాళ్లపాడు, బురదపాలెం, మునగపాడు, వెలిగండ్ల, మంగాపురం గ్రామాలలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలుపంచి బూత్ ఇన్చార్జి లతో మై టి డి పి యాప్ లో ఆ కుటుంబాల వివరాలు నమోదు చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అయినా కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాది లోని తమ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికివందనం పథకాన్ని అమలుచేశారని ప్రతి విద్యార్థి తల్లులు ఎకౌంట్లో ఒక్కో విద్యార్థికి 13 వేల రూపాయలు జమ చేశారని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల తో వృద్ధులు, వితంతువులకు నెలకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు, కిడ్నీ కాలేయం తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు 10000 రూపాయలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15 వేల రూపాయలు గా మొత్తం గా రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. తమ ఎలక్షన్ల హామీ

2లో

## హాస్పిటల్ లో ఉన్న వైసిపి నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జులై 15): పొన్నూరులో టీడీపీ శ్రేణుల దాడిలో తీవ్రంగా గాయపడి, గుంటూరు లోని రమేష్ హాస్పిటల్ ఐ సి యు లో చికిత్స పొందుతున్న వైసీపీ నాయకులు మన్నవ గ్రామ సర్పంచ్ బోనిగల నాగమల్లేశ్వర రావును, యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పరామర్శించారు. వారి కుటుంబానికి పార్టీ తరపున భరోసా ఇచ్చారు. ఈయన వెంట పొన్నూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి అంబటి మురళి, వైసీపీ నాయకులు ఉన్నారు.

## వైసీపీ కుట్రలను తిప్పి కొట్టండి

**మొదటి పేజి తరువాయి ...**

అయినటువంటి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నారని అన్నారు. యువతకు 16,347 పోస్టుల తో డీఎస్సీ నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నారని, పోలీస్ శాఖలు నియామకాలు జరిపారని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల మంది ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని అన్నారు.ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించ బోతున్నారని అన్నారు.రైతు సంక్షేమం కొరకు కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు.అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే న్యాయమైన భోజనం అందిస్తున్నారని అన్నారు.ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని అన్నారు.గత వైసిపిపాలకులు పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని, ఇంకా 4000 కోట్లు ఖర్చు చేస్తేనే ఆ ప్రాజెక్టు పూర్తి అవుతుందని త్వరలోనే ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తామని అన్నారు.త్వరలోనే ప్రత్యేక మార్కాపురం జిల్లా సాకారం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాబు రావు,బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జి లు, క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.




## 16 వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



అగ్నిన్యూస్,మార్కాపురం(జులై15): శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం 16 వార్డు భగత్ సింగ్ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కూటమి సుపరిపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ పట్టణ అధ్యక్షులు ఇబ్రహీం ఖాన్, మాజీ టీడీపీ అధ్యక్షులు తాళ్లపల్లి వెంకట సత్య నారాయణ,మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకట రెడ్డి,మాజి మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ ఎస్ కె. షేక్షావలీ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కొప్పుల శ్రీనివాసులు,16 వ వార్డు అధ్యక్షులు ధనంకుల హరిబాబుయాదవ్,15వ వార్డు అధ్యక్షులు ఓ.రామాంజనేయులు, నందం శేఖర్, మార్కాపురం తెలుగుదేశం పార్టీ 16వ వార్డు కో కన్వీనర్ పంట సుబ్బారావు, కొమెర ఏడుకొండలు,ఆచారి శ్రీను, గోమసాని చిన్న వెంకటేశ్వర్లు.. బూత్ కన్వీనర్ పంటా వెంకట సుబ్బయ్య,తదితర తెలుగుదేశం పార్టీ కమిటి నాయకులు కార్యకర్తలు,స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బీజేపీ సుపరిపాలనపై కరపత్రాల పంపిణీ



అగ్నిన్యూస్,మార్కాపురం(జులై15): మండలంలోని శివరాంపురం గ్రామంలో బిజెపి మండలం ఇన్చార్జి శాతరాజు పల్లి వెంకట ప్రవీణ్ ఆధ్వర్యంలో బీజేపీ 11 సంవత్సరాల సేవా సుపరిపాలన పేదల సంక్షేమం పేరుతో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి నియోజక వర్గ ఇన్చార్జ్ పీవీ కృష్ణారావు బిజెపి తో అభివృద్ధి జరుగుతున్నటువంటి సంక్షేమ పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్నవేనని, ప్రజలు సద్వినియోగపరచుకొని పేదలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వెనుకబడిన ప్రాంతాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం 1290 కోట్ల రూపాయలను విడుదల చేసి ప్రతి ఇంటికి మంచినీరు అందించే విధంగా పనులు ప్రారంభించిన ఘనత బీజేపీ కే దక్కుతుందని కృష్ణారావు తెలిపారు. దేశ అభివృద్ధి దేశ రక్షణ ఎన్డీఏ కూటమితోనే సాధ్యమవుతుందని ప్రజలకు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మార్కాపురం బిజెపి మండల కన్వీనర్ గుమ్మ రాఘవేంద్ర, వెంకటేశ్వర్లు గౌడ్, వెంకటేశ్వర రెడ్డి,బిజెపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఎన్డీఏ కూటమి పై బురదజల్లే విధంగా అధికారుల తీరు



– బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కృష్ణారావు

అగ్నిన్యూస్,మార్కాపురం(జులై15): పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల నందు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పీవీ కృష్ణారావు పాఠశాలను సందర్శించి అక్కడి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పీవీ కృష్ణారావు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోని ఎమ్మెల్యే, మంత్రులు ప్రజలకు సుపరిపాలన అందిస్తూ ఎక్కడ ఎటువంటి అవినీతి లేకుండా పాలించేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం తమ చేతివాటం చూపుతూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా చేయడం హేయమైన చర్యని కృష్ణారావు అన్నారు. పాఠశాలలలో ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి పిల్లల భవిష్యత్తు కోసం విద్యార్థులకు మంచి విద్యను బోధిస్తూ, నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే అక్రమాలకు అలవాటుపడ్డ అధికారులు స్వలాభం కోసం చిన్నారుల జీవితాలను నాశనం చేయడం సమంజసం కాదని హెచ్చరించారు. ఆరోపణల నేపథ్యంలో జరిగిన అధికారులు తమ తీరును మార్చుకోవాలని పదేపదే చెప్తున్నప్పటికీ మారకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు. విద్యా కమిటీ చైర్మన్ కలుపుకొని విద్యార్థులకు మంచి విద్యను అందించాలని కోరారు..

## అర్ధ నగ్న నిరసన తెలిపిన మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు




అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై15): తమ డిమాండ్లు పరిష్కారం చేయాలని కోరుతూ గిద్దలూరు మున్సిపల్ కార్యాలయం దగ్గర మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు అర్ధనగ్న నిరసన తెలియజేయడం జరిగింది. ఈసందర్భంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం నాయకులు వై మౌలాలి, పి మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ జీవో నెంబర్ 36 ప్రకారం క్యాటగిరి వైజ్ గా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం నాయకులు కే పుల్లయ్య, రంగస్వామి, నాగయ్య, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సాగుచేసిన ప్రతి పంటను ఈ.పంటలో నమోదు చేసుకోవాలి




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జులై15): మండలంలోని బోయలపల్లి, గురిజేపల్లి గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లోభాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి ప్రస్తుతం సాగుచేస్తున్న ప్రత్తి పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి వ్యవసాయ విస్తరణ అధికారి టి.పొట్టయ్య మాట్లాడుతూ గులాబీ రంగు పురుగులు రాకుండా వ ఖందు జాగ్రత్తలు తీసుకోవాలని, కంది పంట రైతులు సకాలంలో ట్రైకోడెర్మా/రైజోబియం విత్తనశుద్ధి చేసుకున్న విత్తనాలు విత్తుకోవాలి అని సూచించారు. అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి టి.పొట్టయ్య సాగుచేసిన ప్రతి పంటను ఈ.పంటలో నమోదు చేసుకోవాలి అనితెలియజేసారు. ఎర్రగొండపాలెం మండలం నందు అన్నదాత సుఖీభవ నగదు అర్హత కలిగిన 8659 మంది రైతుకు జమ అవుతుందని తెలియజేశారు. ఇప్పటివరకు ఎర్రగొండపాలెం మండలంలో అన్ని గ్రామాల నుండి 1169 మట్టి నమూనాలను సేకరించి పరీక్ష కొరకు ప్రయోగశాలకు పంపడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ డి.ధనేశ్వర్ నాయక్, ఆర్ ఎస్ కే సిబ్బందులు యం అంజి నాయక్ , షేక్ ఫయాజ్, రైతులు పాల్గొనారు.

## ఖరీఫ్ సీజన్ పంటలు యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం




అగ్నిన్యూస్,పొదిలి(జులై15): మండలంలోని కంబాలపాడు, నందిపాలెం గ్రామలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారు ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2025 క్రింద ఖరీఫ్ సీజన్ నందు సాగు చేసే పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల పై శిక్షణా కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాదికారి దేవిరెడ్డి శ్రీనివాసులు వ్యవసాయ శాఖ నందు అమలులో ఉన్న పథకాలు, విత్తన సరఫరా మొదలైన అంశాల గురించి వివరించారు. భూసార పరీక్షల వల్ల కలిగే ఉపయోగాలు పచ్చిరొట్ట ఎరువులు, వాటి ఆవశ్యకతల గురించి రైతులకు తెలియజేశారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయధికారి శైలజ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, వరి, కంది, మిరప పంటలలో విత్తనం వేసే దగ్గర నుండి పంట కొత్త వరకు చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. మండల ఉద్యానవన శాఖ అధికారి (ఇంచార్జి) బి.ధనలక్ష్మి మాట్లాడుతూ ఉద్యానవన శాఖలో ఉన్నటువంటి పథకాల గురించి తెలియజేశారు. కొత్తగా కూరగాయలు సాగు చేసుకుంటే వాళ్ళకి ఒక హెక్టార్ కి 24000 సబ్సిడీ వస్తుంది అన్నారు. అదేవిధంగా పూల సాగుకు ఒక హెక్టార్ కి 20000 రాయితీ వస్తుందిఅని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుల్లున తేజ,సుమన్ సుకుమార్, ఆయా రైతులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## మైనర్లు వాహనాలతో రోడ్డు ఎక్కితే కఠిన చర్యలు తప్పవు



– సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు

అగ్నిన్యూస్,పొదిలి(జులై15): మండలంలో మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు అంటూ ఎవరైనా సరే ఉపేక్షించేది లేదని సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మైనర్లు వాహనాలను నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్త తీసుకోవాలని ఎస్సై వి.వేమన సూచించారు.అవగాహన లేని వాహనాల మీద ప్రయాణం ప్రమాదకరమని,లైసెన్స్ లేకుండా త్రిబుల్ రైడింగ్ చేస్తే ఇక నేరుగా జైలుకే అని హెచ్చరించారు. మైనర్లు ఎవరైనా సరే వాహనాలు త్రిబుల్ రైడింగ్ జరిపితే ఊరుకునే ప్రసక్తే లేదనీ,త్వరలో ఎవరైతే మైనర్లు వాహనాలు నడుపుతున్నారో గుర్తించి తల్లిదండ్రులకి కౌన్సిలింగ్ అందిస్తామని సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై వి.వేమన లు తెలిపారు.

## ఖరీఫ్ సీజన్ పంటలు తప్పక నమోదు చేయించాలి



అగ్నిన్యూస్,మార్కాపురం(జులై15): మంగళవారం మార్కాపురం మండలంలోని కె కొత్తపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని బుజ్జి బాయ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏవో బుజ్జి బాయ్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కి సంబంధించి రైతులు వేసినటువంటి పంటను బట్టి సంబంధిత పత్రాలతో సిఎస్సి కేంద్రాలలో పంటల బీమా పథకం కింద పేరు నమోదు చేయించుకోవాలని రైతు సోదరులకు తెలపడం జరిగింది. వరి 860, కంది 430, ఎండు మిరప 4500, పత్తి 2100, మినుము 205 ఎకరానికి ప్రీమియం చెల్లించవలెనని తెలియజేశారు. పత్తి పంటకు మంగళవారం తో పంటల బీమా పథకం ప్రీమియం గడువు ముగియనున్నది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెరికల్చర్ టెక్నికల్ అసిస్టెంట్ సుధారాణి, వి ఎస్ ఏ సంధ్య, ఆయా గ్రామరైతులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు నైపుణ్యత ఎంతో అవసరం





జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కుమారి ఇందిర దేవి

అగ్నిన్యూస్,మార్కాపురం(జులై15): చదువుతోపాటు నైపుణ్యత ఎంతో అవసరమని జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కుమారి ఇందిర దేవి అన్నారు. వరల్డ్ యూత్ స్కిల్స్ డే (ప్రపంచ యువ నైపుణ్య)దినోత్సవం పురస్కరించుకుని పట్టణంలోని శ్రీ సాధన డిగ్రీ కళాశాలలో మై భారత్,దీక్ష యూత్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఇందిరా దేవి, కళాశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధన శాస్త్రి లు ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా దీక్ష సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పెయింటింగ్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ఇందిరా దేవి మాట్లాడుతూ యువత నూతన ఉత్సాహంతో టెక్నాలజీని అందిపుచ్చుకొని భవిష్యత్తులో అభివృద్ధి చెందాలని చదువుతోపాటు ప్రతి రంగంలో ఉన్న నైపుణ్యతను అందిపుచ్చుకొని ముందుకు వెళ్లే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.కప్పగంతుల మధుసూదన శాస్త్రి మాట్లాడుతూ యువత ప్రస్తుత సమాజంలో అభివృద్ధి చెందుతున్న నైపుణ్యతను వాటి వివరాలను తెలుసుకొని ఎప్పటికప్పుడు తనకు తాను అభివృద్ధి చెందేందుకు కృషి చేసుకోవాలని అన్నారు. నైపుణ్యాన్ని బట్టి ప్రస్తుత సమాజంలో అవకాశాలు ఇచ్చే అవకాశం ఉన్నది కావున ప్రతి ఒక్కరు నైపుణ్యత యొక్క ఆవశ్యకతను గుర్తుంచుకొని టెక్నాలజీని అందుపుచ్చు కోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మై భారత్, దీక్ష యూత్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శ్రీధర్ సాయి సుబ్బారావు, సాయి లక్ష్మీ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం శేషు కుమార్,వినోద్, పవన్, కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## నీటి సమస్య ను పరిష్కరించిన కమీషనర్

అగ్నిన్యూస్,మార్కాపురం(జులై15): పురపాలక సంఘ పరిధిలో గల పూల సుబ్బయ్య కాలనీ నందు మంచినీటి సమస్యతో రోడ్డెక్కిన మహిళలు అన్న విషయంపై మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ లు మంగళవారం ఫీల్డ్ వెరిఫై చేసారు. ఆ ప్రాంతంలోని ప్రజలతో మాట్లాడి నీటి సమస్య ఏదైనా ఉందా అని అడిగి తెలుసుకుని ఆ సమస్యని పరిష్కరించారు. రాష్ట్రస్థాయిలో ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెలో ఉన్నందు వలన ప్రజలు మీ సచివాలయం పరిధిలో పనిచేయుచున్న వార్డు ఎమినిటిస్ సెక్రటరీ, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ వారిని మీ మీ ఏరియాల యందు నీటి సమస్యపై సంప్రదించిన ఎడల సదరు సమస్యలని ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ పట్టణంలోని ప్రజలకు తెలియజేశారు.

## మద్యం తాగి వాహనం నడిపిన వారికి జరిమానా, జైలు శిక్ష

అగ్నిన్యూస్,కంభం(జులై15): మండలంలో మద్యం తాగి వాహనం నడిపిన ఏ వెంకటరమణ అనే లారీ డ్రైవర్ కు గిద్దలూరు కోర్టు జరిమానా జైలు శిక్ష విధించింది. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలలో మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుపడగా వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా గిద్దలూరు కోర్టు న్యాయమూర్తి భరత్ చంద్ర వెంకటరమణకు 30 రోజులు జైలు శిక్ష, పదివేల రూపాయలు జరిమానా విధించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# కౌలు రైతులకి కౌలు కార్డులు



అగ్నిన్యూస్,పెద్దారవీడు(జూలై15)పెద్ద రైతుల వద్ద పొలం కౌలు కి తీస్కోని పంటలు  సాగు చేయబోయే రైతులకి సి సి ఆర్ సి కార్డులు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి నంద్యాల లక్ష్మి నారాయణ సూచించారు.తంగిరాలపల్లి రైతు సేవా కేంద్రం లో  పొలం పిలుస్తోంది కార్యక్రమం లో కౌలు పత్రాల మంజూరు పై రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.సిసిఆర్సి కార్డు కోసం భూ యజమాని ఆధార్ కార్డు, పొలం 1బి, రైతు యొక్క ఆధార్ నకలు పత్రాలు తీస్కోని సంబంధిత సచివాలయంలోని గ్రామ రెవిన్యూ అధికారిని సంప్రదించాలని కోరారు.ఈ సంవత్సరం ఒక్కో రైతు సేవా కేంద్రం పరిధిలో 100 కార్డులు ఇవ్వాలనే లక్ష్యాన్ని ఉన్నతాధికారులు నిర్దేశించినట్టు తెలిపారు. భూయజమాని హక్కులకు భంగం కలుగకుండా ప్రభుత్వం కౌలు దారు హక్కు చట్టం  2019 చేసిందని,  కౌలుకు తీసుకున్న రైతుకి ఆ సంవత్సరం పంట మీద మాత్రమే హక్కు కలిగి ఉంటాడని తెలిపారు. పొలము మీద ఎలాంటి హక్కు ఉండదని, అమ్మకోవడానికి కుదరదని తెలియజేశారు.ఈ కౌలుదారు కార్డు తీసుకోవడం వలన కౌలుదారులకు పంట నమోదు చేంయించుకునేందుకు,ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే ఇన్పుట్  సబ్సిడీ పొందేందుకు, పండిన పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునేందుకు ఉపయోగ పడుతుందని తెలియజేశారు. అలాగే బ్యాంకుల ద్వారా రుణం పొందడానికి కూడా అవకాశం ఉందని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రతి రైతు సేవా కేంద్రంలో గ్రామ రెవిన్యూ, వ్యవసాయ సహాయకులు సచివాలయ సిబ్బంది కౌలు రైతులని గుర్తించాలని కోరారు. కావున గ్రామంలో కౌలు రైతులకి కౌలు కార్డులు పెద్ద రైతుల వద్ద పొలం కౌలు కి తీస్కోని పంటలు  సాగుచేయబోయే రైతులకి సి సి ఆర్ సి కార్డులు తీసుకోవాలని  చేయాలని మండల వ్యవసాయాధికారి ఎన్.లక్ష్మి నారాయణ చెప్పారు. మంగళవారం తంగిరాల పల్లి రైతు సేవా కేంద్రం లో  పొలం పిలుస్తోంది కార్యక్రమం లో కౌలు పత్రాల మంజూరు పై రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.సిసిఆర్సి కార్డు కోసం భూ యజమాని ఆధార్ కార్డు, పొలం 1బి మరియు రైతు యొక్క ఆధార్ నకలుపత్రాలు తీస్కొని సంబంధిత సచివాలయం లోని గ్రామ రెవిన్యూ అధికారిని సంప్రదించాలని కోరారు. ఈ సంవత్సరం ఒక్కో రైతు సేవా కేంద్రం పరిధిలో 100 కార్డులు ఇవ్వాలనే లక్ష్యాన్ని ఉన్నతాధికారులు నిర్దేశించినట్టు తెలిపారు. భూయజమాని హక్కులకు భంగం కలుగకుండా ప్రభు త్వం కౌలు దారు హక్కు చట్టం  2019 చేసిందని,  కౌలుకు తీసుకున్న రైతుకి ఆ సంవత్సరం పంట మీద మాత్రమే హక్కు కలిగి ఉంటాడని తెలిపారు. పొలము మీద ఎలాంటి హక్కు ఉండదని, అమ్ముకోవడానికి కుదరదని తెలియజేశారు. ఈ కౌలుదారు కార్డు తీసుకోవడం వలన కౌలుదారులకు పంట నమోదు చేయించుకునేందుకు, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే ఇన్పుట్  సబ్సిడీ పొందేందుకు, పండిన పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునేందుకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. అలాగే బ్యాంకుల ద్వారా రుణం పొందడానికి కూడా అవకాశం ఉందని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రతి రైతు సేవా కేంద్రంలో గ్రామ రెవిన్యూ,వ్యవసాయ సహాయకులు సచి వాలయ సిబ్బంది కౌలు రైతులని గుర్తించాలని కోరారు . కావున గ్రామం లోని రైతులు ఎవరైనా కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నట్లు అయితే తప్పకుండా కౌలు  కార్డులు పొందాలని, దరఖాస్తు చేసిన మూడు దినాలు లోపల  కార్డు మంజూరు చేయబడుతుందని  తెలియజేశారు. పంట నమోదు లో కౌలు కార్డుదారులు అందరిని చేర్చాలని వ్యవసాయ అధికారి ఎన్ లక్ష్మీనారాయణ తెలియజేశారు. ప్రభుత్వం ద్వారా పంట సాగుకు అందించే అన్నదాత సుఖీభవ నిధులు కూడా  పొలం లేని కౌలు దారులకు కార్డు ద్వారా అందజేస్తారని తెలిపారు. కావున మండలంలోని కౌలు రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.పంట సాగు చేసిన రైతులు ఈ పంట నందు నమోదు చేయించు కోవాలని, ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకం లో నిర్ణీత రుసుము చెల్లించి చేరాలని కోరారు.అనంతరం గ్రామం లో సాగు లో వున్న ప్రత్తి పంటని పరిశీలించారు.ఈ అవగాహన కార్యక్రమంలో వి ఏ  ఏ జిలాని, ఏ ఈ ఓ సునీల్ నాయక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ను సత్కరించిన టిడిపి నేతలు



అగ్నిన్యూస్,మార్కాపురం(జులై 15): వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ గా నూతనంగా ఎన్నికైనటువంటి మాలపాటి వెంకటరెడ్డిని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు మార్కాపురం మండల దళిత సామాజిక వర్గానికి చెందిన టిడిపి నేతలు కలసి పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బుదాల జాన్ డేవిడ్,టిడిపి మండల ప్రధాన కార్యదర్శి  మాకం అబ్రహం, టిడిపి నేతలు  సుబ్బారావు, రాజు, ఏసేబు, సంతోష్,మరి కొంత మంది టిడిపి నేతలు పాల్గొన్నారు.

# మాజి సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన చే రెడ్డి శ్రీకాంత్ రెడ్డి



అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై15):  నియోజకవర్గంలోని రాష్ట్ర గ్రీవెన్షల్ సహాయక కార్యదర్శి చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మంగళవారం వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలసి గిద్దలూరు నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా దిశా నిర్దేశాలలో భాగంగా వైఎస్ఆర్సిపి పార్టీ నిర్ణయించే ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలను చురుగ్గా జనాలలోకి తీసుకువెళ్లాలని కూటమి ప్రభుత్వ అన్యాయాలను, అక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించినట్లు తెలిపారు.అంతేగాక రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జి అయిన కుందూరు నాగార్జున రెడ్డిని గెలిపించుకోని తిరిగి గిద్దలూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీ జెండా రెపరెపలాడాలని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వెల్లడించారని  చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి రాష్ట్ర గ్రీవెన్షల్ సహాయక కార్యదర్శి తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే  only soft copy

## మద్యం తాగి వాహనం నడిపిన వారికి జరిమానా, జైలు శిక్ష



అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై15):గిద్దలూరులో మద్యం సేవించి, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన కేసులో మేకల సతీష్ కుమార్ అను అతనికి గిద్దలూరుఏ జె ఎఫ్ ఎం జడ్జి భరత్ చంద్ర 80 రోజులు జైలు శిక్ష, 10,000 జరిమానా  విధిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు కే.సురేష్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపారు.

## ఏ బి యం పాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



అగ్నిన్యూస్,దోర్నాల(జూలై15): పట్టణంలోని ఏ బి యంఎస్సీ పాలెం పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొన్నారుసుపరిపాలనలో భాగంగా ఏడాది పాలనలో ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.




## డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు జర్నలిస్టు హెల్త్ స్కీమ్ పొడిగింపు

- జీవో ఎం.ఎస్ నెం. 77 విడుదల
- సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల

అగ్నిన్యూస్,అమరావతి(జులై15): వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంగళవారం జీవో యం.యస్ నెం. 77 ను జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకులు హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. కావున రాష్ట్ర వ్యాప్తంగా అక్రిడిటేషన్లు అమలులో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకం ప్రీమియం క్రింద రూ.1250 లు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సిఎఫ్ఎంఎస్.ఏపీ.జిఓవి.ఐఎన్ వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు చెల్లించి లబ్ధి పొందవలసినదిగా సంచాలకులు తెలిపారు.హెడ్ ఆఫ్ అకౌంట్ 8342- 00- 120- 01-03-001-001, డి డి ఓ కోడ్ 2703 0802 003. ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా, రెన్యూవల్ చేయించుకున్న రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ జిరాక్స్ కాపీలను విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్, ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లోని రెండవ ఫ్లోర్ లో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకుల కార్యాలయంలోనూ, జిల్లా స్థాయి జర్నలిస్టులు సంబంధిత జిల్లా కేంద్రాల్లోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాలని సంచాలకులు హిమాన్షు శుక్ల తెలిపారు.వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం ప్రీమియం రూ. 2,500 కాగా ఇందులో జర్నలిస్టు వాటా రూ. 1,250, ప్రభుత్వం వాటా రూ. 1,250 అన్నారు. జర్నలిస్టు, భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు. ఈ స్కీమ్ లో భాగంగా ప్రభుత్వం కార్పస్ ఫండ్ ను నిర్వహిస్తూ జర్నలిస్టుల వైద్య ఖర్చులను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు విధి విధానాలను అనుసరించి చెల్లిస్తుందన్నారు.జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్య సేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ తరహాలో నగదు రహితంగా వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్య సేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్ధేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత అవుట్ పేషెంట్ సేవలు కూడా పొందవచ్చని ఆయన వివరించారు. ఈ పథకానికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా, అదే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని ఆయన పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించు కోవాలని హిమాన్షు శుక్ల ఆ ప్రకటనలో కోరారు.

## ఏడు మంది వైకాపా కౌన్సిలర్ల ను సస్పెండ్ చేసిన వైసీపీ అధిష్టానం



అగ్ని న్యూస్, మార్కాపురం (జూలై 15):మార్కాపురం పురపాలక సంఘంలో చైర్మన్గా ఉన్న చర్లంచెర్ల బాలమురళీకృష్ణ వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం తీర్మానం నెగ్గించడంలో పార్టీ నియమాల విరుద్ధంగా ప్రవర్తించిన ఏడు మంది కౌన్సిలర్లను పార్టీ అధిష్టానం సస్పెండ్ చేస్తూ ఉత్తరుడు జారీ చేసింది.పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రకాశం జిల్లా, మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన మార్కాపురం కౌన్సిలర్లను సస్పెండ్ చేశారు. సస్పెండ్ అయిన వారిలో షేక్ ఇస్మాయిల్ (17వ వార్డు కౌన్సిలర్, వైస్ చైర్మన్), బుశెట్టి నాగేశ్వరరావు (24వ వార్డు కౌన్సిలర్), టి. రంగలక్ష్మమ్మ -(19వ వార్డు కౌన్సిలర్), షేక్ ఖుర్షిద్ బి (29వ వార్డు కౌన్సిలర్),ఏలూరి జ్యోతి -(10వ వార్డు కౌన్సిలర్), షేక్ ఫాతిమా -(12వ వార్డు కౌన్సిలర్),బుర్రి యల్లమ్మ (14వ వార్డు కౌన్సిలర్) లు ఉన్నారు. వీరు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు ఫిర్యాదులు వచ్చిన నేపధ్యంలో క్రమశిక్షణా కమిటీ సిఫార్సుల మేరకు పార్టీ అధ్యక్షుల వారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.



# చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చండి



– రాత్రి వేళల్లో కూడా ప్రచారం చేస్తున్న ఎంఈఓ

అగ్ని న్యూస్,కంభం (జూలై 15): మండలం లోని ఔరంగాబాద్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని, ప్రభుత్వంతరపు నుండి వచ్చే విద్యార్థి పథకాలను తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ రాత్రి వేళ ఇంటింటి ప్రచారం చేస్తున్న కంభం మండల విద్యాశాఖాధికారి అబ్దుల్ సత్తార్. ఈకార్యక్రమంలో ఎంఈఓ వెంట జంగంగుంట్ల కాంప్లెక్స్ చైర్మన్ గని.వెంకటేశ్వర్లు, సిఆర్పీ మురళీ మోహన్, ఎంఈవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్థాపితం : 2001
శ్రీ విద్య కోచింగ్ సెంటర్
బ్రాంచ్ -1 : ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన
బ్రాంచ్ -2 : ఐడియల్ కాలేజి బజార్, మార్కాపురం
నవోదయ కోచింగ్
నవోదయ విద్యాలయంలో ...
6 వ తరగతి ప్రవేశం కొరకు శిక్షణ ఇవ్వబడును
నవోదయ / సైనిక్ స్కూల్ కోచింగ్ వలన
విద్యార్థులకు మ్యాథ్స్ పైన గణనీయమైన పట్టు లభిస్తుంది
మరియు లాజికల్ థింకింగ్ అలవడుతుంది.
అడ్మిషన్లు జరుగుచున్నవి
హాస్టల్ వసతి కలదు
DIRECTOR : Ch.Sreedhar, M.A.,B.Ed
Cell : 94407 07022




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)